న్యాయ వ్యవస్థపై అవగాహన ఉండాలి

సమావేశంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జీ న్యాయమూర్తి శీతాల్ డీబీ

నవాబుపేట, ఫిబ్రవరి18: మండల పరిధిలోని మాదారం గ్రామంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో మంగళవారం న్యాయ వ్యవస్థ పనితీరుపై సీనియర్ సివిల్ జడ్జి శీతల్ డీబీ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డబ్బు లావాదేవీలు చేసే సమయంలో ప్రామీసరీ నోటును చాలా జాగ్రత్తగా రెవెన్యూ స్టాంపు వేసి అందుకు తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. న్యాయస్థానాల్లో న్యాయం ఎలా పొందాలో వారు ఎవరిని సంప్రదించాలో కూడా వివరంగా తెలిపారు. ఆర్థిక స్థోమత లేని సమయంలో మండల న్యాయ సేవా అధికారులను సంప్రదించాలని తెలిపారు. సంవత్సరానికి మూడు లక్షల ఆదాయం కంటే తక్కువ ఆదాయం కలిగిన వారికి మండల న్యాయ సేవా అధికారులు రూపాయి ఖర్చు లేకుండా న్యాయం చేస్తారని దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే మహిళలకు అయితే పరిమితులంటూ ఏమి లేవని ఉచితంగానే న్యాయస్థానాల్లో న్యాయం పొందవచ్చన్నారు. సివిల్, క్రిమినల్ కేసులకు సంబంధించిన పలు విషయాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ హెల్ డిఫెన్స్ కౌన్సిల్ టి. వెంకటేశ్, అసిస్టెంట్ లీగల్ హెల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. శ్రీనివాస్, ఎంఈవో అబ్దుల్ రహమాన్, మాదారం గ్రామ మాజీ సర్పంచులు అంజయ్య, బండారు రాములు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

యాదవులు సంఘటితంగా ఉండాలి

సమావేశంలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ సంఘం అధ్యక్షుడు

కులకచర్ల, ఫిబ్రవరి 18: యాదవులు సంఘటితంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ సంఘం అధ్యక్షుడు జింకల యాదయ్య యాదవ్ అన్నారు. మంగళవారం చౌడాపూర్ మండల పరిధిలోని పుర్సంపల్లి గ్రామంలో అఖిల భారత యాదవ మహాసభ సంఘం చౌడాపూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత యాదవ మహాసభ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అఖిల భారత యాదవ మహాసభ చౌడా పూర్ మండల అధ్యక్షుడిగా పుర్సంపల్లి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా సల్లల కరుణాకర్, ఉపాధ్యక్షులుగా గోద రమేశ్, గురుకుంట సత్యయ్య, కమిటీ సభ్యులుగా గోద నరేశ్, మురుగని శ్రీనివాసులు, మురుగని వెంకట్‌రాములు, దొరమోని రాజేశ్, మంచమోని శేఖర్, కృష్ణయ్యలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన

కులకచర్ల, ఫిబ్రవరి 18 : మండల కేంద్రంలోని పెద్ద గేటు చౌరస్తా నుంచి చిన్నగేటు వరకు పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులు పూర్తి అవుతున్నట్లు డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్ అన్నారు. మంగళవారం రోడ్డు పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు పూర్తి చేసి హైమాస్ట్ లైట్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనందం, డైరెక్టర్ నాగని ఎల్లయ్య, కొమ్ము శ్రీనివాస్, కాకి నరహరి, దొమ్మ బాబు, తుప్పలి బాలకృష్ణ, మేకుల భీమయ్య, దొమ్మ వెంకట్, కుదురుటి భాను, దొమ్మ రమేశ్, మురళీ, గణేశ్ పాల్గొన్నారు.

పంటల సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

మర్పల్లి, ఫిబ్రవరి 18: యాసంగిలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకోవా లని ఏఈవో మహేశ్ సూచించారు. మంగళవారం మండలంలోని సిరిపురం రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని రైతుల పొలాలవద్దకు వెళ్లి డిజిటల్ సర్వే చేసి అన్‌లైన్‌లో పంటలను నమోదు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు సాగు చేసిన ప్రతీ రైతు తమ పంటలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, మార్కెట్‌లో, కొనుగోలు కేంద్రాల్లో విక్రయాలు చేసేందుకు సులభంగా ఉంటుందన్నారు.

నక్షాతో భూ వివాదాలకు చెక్

కొడంగల్, ఫిబ్రవరి 18: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన నక్షా పైలెట్ ప్రాజెక్ట్ సర్వేతో మున్సిపల్ పరిధిలోని ఇండ్లు, భూ సంబంధిత వివాదాలకు చెక్ పడనున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధి సుధీర్‌గోలి పేర్కొన్నారు. మంగళవారం పట్టణ శివారులోని హెలీప్యాడ్ వద్ద నక్షా సర్వేను అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల పాటు కొనసాగే సర్వేలో వ్యవసాయ సాగు భూముల మాదిరిగానే మున్సిపాలిటీల్లో కూడా పక్కాగా సర్వే చేసి నక్షా రూపొందించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధితో పాటు ఇండ్లు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాల సర్వేతో హద్దులు, విస్తీర్ణాన్ని డిజిటల్ పద్ధతిలో రూపొందిద్దుకుంటుందన్నారు. సర్వే కోసం ఇప్పటికే కొడంగల్‌కు ప్రత్యేక హెలీకాప్టర్ చేరుకుందన్నారు. నక్షా ఏర్పాటుతో భూ వివాదాలు తొలగిపోవడంతో ఆస్తికి సంబంధించి ప్రత్యేక క్యూఆర్‌కోడ్ నంబరును కేటాయించనున్నారు. సర్వే మూడు పద్ధతుల్లో జరగనుందని, ఫొటో, ప్రాపర్టీల కొలత వంటివి పూర్తైన తరువాత పాపర్డీకార్డ్ అందించనున్నారు. ఈ కార్డుతో సులభంగా స్వంత ఆస్తిని విక్రయించడం కానీ, కొనుగోలు చేసుకోవడానికి పూర్తి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

నక్షా సర్వే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ, మున్సిపల్ చైర్మన్ బలరాం నాయక్, మేనేజర్ ఆంజనేయులు, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డితో పాటు సర్వే ఆఫ్ ఇడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్వోసీ అందజేత..

మర్పల్లి, ఫిబ్రవరి 18: మండలంలోని కొత్లాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అసుపత్రిలో చికత్స పొందుతున్నాడు.. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం మంగళవారం స్పీకర్ ప్రసాద్ కుమార్ రూ.80 వేల ఎల్వోసిని అందజేశారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు సురేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ధారూరు, ఫిబ్రవరి 18: మండల పరిధిలోని మోమిన్‌ఖుర్దు గ్రామంలో గ్రామ దేవతలకు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్‌కుమార్, రాములు, రాజుగుప్త, యాదయ్య, వెంకట్ రాం రెడ్డి, లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, కృష్ణగౌడ్, రవికుమార్, ఉన్నారు.

టీజీసీపీఎస్ఈయూ కరపత్రం ఆవిష్కరణ

కొడంగల్, ఫిబ్రవరి 18: తెలంగాణ కంట్రీబ్యూటరీ స్కీం (టీజీసీపీఎస్ఈయూ)కరపత్రాన్ని టీజీసీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్ మంగళవారం స్థానిక జడ్పీ బాలిక పాఠశాలలో బోజన విరామ సమయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ అంతం చేసి పాత పెన్షన్ పద్ధతి అమలు చేసేంత వర కు పోరాటాలు చేయాలని, ఉద్యోగులంతా సంఘటితంగా ఉద్యమించేందుకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల సీపీఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో దంపతుల ఆత్మహత్య

దౌల్తాబాద్, ఫిబ్రవరి 18: కుటుంబ కలహాలతో ఉరివేసుకుని దంపతుల ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.మండల కేంద్రంలోని మీదిమోసటి కాలనీలో నివాసం ఉంటున్న ఎండీ మహబూబ్ (32) ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆయన భార్య లతిఫాభేగం (24). వారికి ఇద్దరూ మగ బిడ్డలు ఉన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఒకేసారీ మృతి చెందడంపై అనుమానాలకు తావిస్తున్నది. సంఘటనపై ఎస్ఐ రవిగడెడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

నేడు కరెంటు సరఫరాలో అంతరాయం

పరిగి, ఫిబ్రవరి 18: 33 కేవీ విద్యుత్ కొత్త లైన్ పనుల వల్ల బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పరిగి మండలంలోని మాదారం, పేటమాదారం, రంగాపూర్, బసిరెడ్డిపల్లి, నజీరాబాద్, న్యామత్‌నగర్, రంగాపూర్‌తాండ, పరిగిలోని సన్‌సిటీ కాలనీ, జయంతినగర్, కెఆర్‌ఆర్ కాలనీ, ఎన్‌ఆర్‌ఐ కాలనీ, మధురానగర్‌కాలనీ, లక్ష్మీనగర్, ఆర్‌టీసీ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ హరిక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

కరెంట్‌షాక్‌తో వ్యక్తికి తీవ్రగాయాలు

కులకచర్ల, ఫిబ్రవరి 18 : ప్రమాదవశాత్తు వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామానికి చెందిన ఆంజనేయులు చౌడాపూర్ మండల కేంద్రంలోని వీరాపూర్ వెంకటయ్య ఇంట్లో ఇంటికి పెయింటింగ్ వేస్తున్నాడు. ఇంటి సమీపంలో 33కేవీ విద్యుత్ వైర్లు ఉండటంతో విద్యుత్ వైర్లు తగిలి ఆంజనేయులుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108కు ఫోన్ చేసి సమాచారం అందించగా వినోద్, నర్సింహులు అక్కడికి వెళ్లి ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం పరిగి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

భూమిని కాపాడాలని తహసీల్దార్‌కు వినతి



కులకచర్ల, ఫిబ్రవరి 18 : సర్వే నెంబర్ 699లో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కులకచర్ల గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ మురళీధర్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. సర్వే నెంబర్ 699లో నాలుగు ఎకరాల పొలంలో వంద సంవత్సరాల నుంచి కాస్తులో ఉంటున్నామని పేర్కొన్నారు. కొందరు పెద్దల సహాయంతో బంజార సంఘం వారు తాములేని సమయంలో ఈ భూమిని ఆక్రమించుకోవడానికి వచ్చారని అన్నారు. తమ భూమిలో అక్రమ కట్టడాలను నిలిపి వేసే విధంగా చూసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు శివని చెంద్రయ్య, వెంకయ్య, హన్మయ్య, బసప్ప పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం..

కులకచర్ల, ఫిబ్రవరి 18 : నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌లో రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముత్యాలయ్య గుడిసె అంటుకు పోవడంతో మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకురాలు సునందబుగ్గన్న యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం, ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో రాంరెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అంజయ్యగౌడ్, బీఆర్ఎస్ యువనాయకులు తరుణ్‌యాదవ్, గ్రామస్తులు లలిత, ఆనెమోని చంద్రశేఖర్, బోయిని శ్రీనివాస్, కుమ్మరి నర్సింహులు, జంగయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



పరిగి, ఫిబ్రవరి 18: పరిగిలోని అనంతరెడ్డినగర్‌లో గల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శివపార్వతుల కల్యానాన్ని వీక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. మాజీ జెడ్పీటీసీ బి.హరిప్రియ–ప్రవీణ్‌కుమార్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ గడ్డ ఇలియాస్ తండ్రి ఇస్మాయిల్, వయస్సు: 27సం॥లు, నివాసం: 2-63, వృత్తి : వ్యాపారము, గ్రామము వీరన్నపేట్, మండలము జిల్లేడ్ చౌదరి గూడెం, జిల్లా రంగారెడ్డి వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించ గలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - జిల్లేడ్ గ్రామము, మం॥ జిల్లేడ్ చౌదరిగూడెం, రంగారెడ్డి జిల్లా, జిల్లేడ్ గ్రామ శివారులో సర్వే నం.143 & 143/అ లో గ్రీన్ పార్క్ కాలనీలో ప్లాటు నం.17/P, మొత్తం వైశాల్యం 160 చదరపు గజముల ప్లాటు కలదు.
హద్దులు : - తూర్పు : ప్లాటు నం.8, **పడమర :** 33 వెడల్పు రోడ్డు, **ఉత్తరము :** మిగిలిన ప్లాటు నం. 17/P, . **దక్షిణము :** ఇతరుల భూమి

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ,
షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా శ్రీమతి మాగాడి రాజ్యలక్ష్మి భర్త ఆంజనేయులు, వయస్సు : 29 సం॥లు, నివాసము : గ్రా॥ మల్లిఖార్జున కాలనీ, షాద్‌నగర్ లోన్, ఫరూఖ్‌నగర్ మండలము, జిల్లా రంగారెడ్డి, వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించ గలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - చటాన్‌పల్లి గ్రా॥, ఫరూఖ్‌నగర్ మం॥, జిల్లా రంగారెడ్డి, చటాన్‌పల్లి గ్రామ శివారులో సర్వే నం. 616/ A1, 2, 3, 4, 5, 6, 617/A, AA, E, EE, U UU & 622/RU లో మారుతినగర్ లోని ఖాళీ ప్లాటు నెం.158 యొక్క వైశాల్యము 112.44 చ.గ. ప్లాటు కలదు.
హద్దులు : - ఉత్తరము : ప్లాటు నం.150, **దక్షిణము:** 25-0 వెడల్పు రోడ్డు, **తూర్పు :** ప్లాటు నెం.159, **పడమర :** ప్లాటు నెం.156 & 157

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ,
షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ కమ్మరి అలవేలు భర్త శ్యాంసుందర్, వయస్సు : 42 సం॥లు, నివాసం: 1-87/1, వృత్తి: వ్యాపారము, గ్రామము, సుల్తాన్‌పూర్, మండలము పరిగి, జిల్లా వికారాబాద్ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించి నారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించ గలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - గ్రామము సుల్తాన్‌పూర్, మం॥ పరిగి, జిల్లా వికారాబాద్, సుల్తాన్‌పూర్ గ్రామములో ఇల్లు నం.4-101, మొత్తం విస్తీర్ణం 125 చదరపు గజములు లేదా 104.51 చదరపు మీటర్లు గల గృహము కలదు.
హద్దులు : - ఉత్తరము : రోడ్డు, **దక్షిణము:** దానకర్త ఖాళీ స్థలము, **తూర్పు :** 60 ఫీట్ల జి.టి. రోడ్డు, **పడమర :** జి.క్రిష్ణయ్య ఇల్లు.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ,
షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

శ్రీనివాస్ జ్ఞాపకార్థం
అనాథ ఆశ్రమానికి విరాళం



శ్రీనివాస్ జ్ఞాపకార్థం యజ్ఞా ఫౌండేషన్‌కు విరాళం అందజేస్తున్న స్నేహితులు

వికారాబాద్, ఫిబ్రవరి 18: శంకర్ పల్లి మండలం బుల్కపురం గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఫిబ్రవరి 6న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అతని స్నేహితులు అన్నారు. 2018 కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన శ్రీనివాస్ స్నేహితులు అతని కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని అనుకున్నారు. అందులో భాగంగా స్నేహితుల నుంచి రూ.1,10,100 లను కలెక్ట్ చేశారు.ఆ డబ్బును కుటుంబ సభ్యులకు ఇవ్వాలని వెళ్లగా వారు నిరాకరించి, ఏదైనా అనాథ ఆశ్రమానికి డొనేట్ చేయాలని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సూచించారు. దీనితో కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని దన్నారంలో ఉన్న యజ్ఞ ఫౌండేషన్ వివేకానంద గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉజ్వల్ రాజ్ కు ఆ అమౌంట్ అందజేశారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని అనుకొని వారు మంచి మనసును చాటుకుంటే, కుటుంబ సభ్యులు అమౌంట్ ను అనాథ ఆశ్రమానికి ఇవ్వాలని సూచించి గొప్ప ఉదార స్వభావాన్ని చాటుకున్నారని పలువురు అంటున్నారు. ఈ కార్యక్రమంలో మృతి చెందిన శ్రీనివాస్ సోదరుడు బుచ్చి రాజ్, 2018 కానిస్టేబుల్ బ్యాచ్ స్నేహితులు శ్రీశైలం, ప్రేమ్, సాయి, రాజ్ కుమార్,మహేశ్ తదితరులు ఉన్నారు.

శ్రీశైలానికి పాదయాత్రగా శివస్వాములు

దోమ, ఫిబ్రవరి 18: గత 35 రోజులుగా మండల దీక్షలు చేపట్టిన శివస్వాములు మంగళవారం ఇరుముడులు ధరించి పాదయాత్రగా బయలుదేరి శివరాత్రి పర్వదినం నాటికి శ్రీశైలం చేరుకొని అక్కడ శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందేకు వారంతా పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

యూ-డైస్‌లోని అన్ని అంశాలను పూర్తి చేసి పంపాలి

దోమ, ఫిబ్రవరి 18: ప్రతి పాఠశాల నుంచి విధిగా యూ–డైస్‌లోని అన్ని అంశాలను పూర్తి చేసి పంపాలని దోమ మండల విద్యాధికారి వెంకట్ అన్నారు. మంగళవారం దోమ మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ బొంపల్లి కాంప్లెక్స్‌లో మండల విద్యాధికారి వెంకట్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతుల వారిగా ఎఫ్ఎ–1,2,ఎస్ఎ,ఎఫ్ఎ–3 ఆన్‌లైన్ ఎంట్రీలతో పాటుగా ఎఫ్ఎల్ఎన్,బేస్‌లైన్ లిప్‌లతో పాటుగా అపార్ ఐడీ జనరేషన్‌ను పూర్తి చేసే దిశగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు.పాఠశాలల్లో టాయిలెట్స్, కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్స్ తదితర వివరాలను తెలుపడమే కాకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి ఎంఈవో వెంకట్ సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఊరడమ్మ జాతర

పెద్దేముల్, ఫిబ్రవరి 18 : పెద్దేముల్ మండలం ఖానాపూర్ గ్రామంలో ఊరడమ్మ జాతర మంగళవారం వైభవంగా జరిగింది. మహిళలు పిండి వంటలు చేసి బోనాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.జాతర ఉత్సవాలకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఊరువాడ సల్లంగా ఉండాలని మొక్కుకున్నారు. పాడి పంట బాగుండాలని వేడుకున్నారు.

బంట్వారం, ఫిబ్రవరి 18 : కోట్‌పల్లి మండలం జిన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉమ్మిల్ల కిష్టయ్య మరణించడంతో వారి కుటుంబానికి పార్టీ మండల అధ్యక్షుడు సుందరి అనీల్ రూ.ఐదు వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకులు హుస్సేన్, సుందరి దయాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరేశం, నాయకులు ప్రభాకర్, పెంటయ్య, యూత్ అధ్యక్షులు వీరేశం ఉన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby cautioned that M/s. Generic Crop Sciences Pvt. Ltd., represented by its Managing Director, Sri. Lella Venkateshwara Rao, issues this Public Notice to inform and warn all General public be concerned that Sri K. Srikanth Reddy, S/o. Narsireddy, R/o. H.No. 2-2-143/168/A/1, Adasha nagar, Near Railway station, Tandur, Vikarabad District-501141, Telangana State, who was employed as a Senior Sales Officer (HQ: Tandur), was appointed on 25/05/2023 and has been terminated from his services with effect from 01/02/2025.

It has come to the company's notice that during his tenure, Sri K. Srikanth Reddy exhibited indecent behavior and misconduct, which was detrimental to the company's reputation and work environment. Furthermore, he was involved in financial irregularities, including embezzlement of company funds and unauthorized transactions, causing significant financial losses to the company. He also engaged in business dealings without prior approval or knowledge of the company, thereby violating company policies and ethical standards.

As per the telecom discussion held on 31/01/2025, Sri K. Srikanth Reddy voluntarily submitted his resignation, which was accepted by the company. In view of his conduct and financial misdeeds, his employment with M/s. Generic Crop Sciences Pvt. Ltd. stands terminated with effect from 01/02/2025, exclusively upon his personal request.

Therefore, the general public, business associates, clients, agents, and customers who are associated with the company are strictly cautioned not to engage in any type of transactions, dealings, or payments with Sri K. Srikanth Reddy under the assumption that he represents M/s. Generic Crop Sciences Pvt. Ltd. Any such transaction/s or dealings shall be at the sole risk and responsibility of the concerned parties, and the company shall not be liable for any consequences arising thereof. It has also come to the company notice that the said K Srikanth Reddy is threatening the co-employees and the management with dire consequences and threatening that he will commit suicide and for which the company shall not be held responsible for any acts he commits further.

For any further clarifications, please contact the undersigned.

For M/s. Generic Crop Sciences Pvt. Ltd.

Sri. LELLA VENKATESHWARA RAO
Managing Director